భోగ భాగ్యాల భోగి

తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతి వచ్చేసింది. మూడురోజుల పండగలో భాగంగా తొలిరోజు భోగి పండగను ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గ ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఊరురా తెల్లవారు జామునే పెద్దలు, పిల్లలు అంతా కలిసి భోగి మంటలు వేశారు. ఈ మంటల్లో ఆవు పేడ పిడకలు వేశారు. మహిళలు ఇళ్ల ముందు అందమైన రంగవల్లులు వేసి వాటి మధ్యలో గొబ్బెమ్మలను పెట్టారు. చిన్నారులకు భోగిపళ్లు పోశారు. చీపురుపల్లిలో విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తన నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి భోగి సంబరాల్లో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


లక్కవరపుకోట: ఎల్.కోటలోని బీసీ కాలనీలో వేసిన భోగి మంట వద్ద కాలనీ వాసులు


కొత్తవలస: కొత్తసుంకరపాలెం గ్రామంలో భోగి మంట వద్ద గ్రామస్తులు


గంట్యాడ: పెదవేమలిలో భోగి మంట కాగుతున్న స్థానికులు


గుర్ల: కెల్ల గ్రామంలో వేసిన భోగి మంట వద్ద గ్రామస్తులు


బొండపల్లి: కొవ్వాడపేటలో వేసిన భోగి మంట వద్ద యువతుల సందడి


చీపురుపల్లి: చీపురుపల్లిలోని తన నివాసం వద్ద నిర్వహించిన భోగి సంబరాల్లో కుటుంబ సభ్యులతో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్


జామి: విజినిగిరిలో వేసిన భోగి మంట వద్ద స్థానికులు


చీపురుపల్లి: చీపురుపల్లిలోని పాతకుమ్మరి వీధిలో భోగి మంటవద్ద జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష,దంపతులు



చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడిలోని శ్రీవేద జూనియర్ కళాశాలలో భోగి మంట చుట్టూ నృత్యం చేస్తున్న విద్యార్థినులు


శృంగవరపుకోట: ఎస్.కోటలోని పెద్ద వీధిలో వేసిన భోగి మంట వద్ద ఓ కుటుంబ సభ్యులు


దత్తిరాజేరు: ఎస్: చింతలవలసలో భోగి మంట వద్ద సెల్ఫీ తీసుకుంటున్న యువకులు

క్లుప్తంగా

భాగ్యలక్ష్మీ దేవిగా దర్శనం


భాగ్యలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిస్తున్న రాజరాజేశ్వరీదేవి

బొండపల్లి: దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారు ఆదివారం భోగి పండగ సందర్భంగా భక్తులకు భాగ్యలక్ష్మీ దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు దూసి శ్రీధర్‌శర్మ భక్తులతో ప్రత్యేక పూజలు నిర్వ హించారు.

'ధీర' ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ


ముస్లింలకు దుస్తులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): ధీర ఫౌండేషన్ అధినేత బొత్స సందీప్ సమకూర్చిన దుస్తులను గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని 14 మంది ముస్లింలకు జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు ఆదివారం పంపిణీ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ, మండలపార్టీ అధ్యక్షుడు కొణిశ కృష్ణంనాయుడు, ఎలకల అప్పలనాయుడు,వలిరెడ్డి లక్ష్మణ,సూరిబాబు,సివుకు కాంతారావు,ఇక్బాల్‌షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పరుగు పందెం పోటీలు

చీపురుపల్లి: జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా ఆశయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యా ర్థులకు స్థానిక జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఆశయ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వారం రోజుల పాటు జాతీయ యువజన వారోత్సవాలు నిర్వ హిస్తున్నట్లు చెప్పారు.

భీమసింగిలో సంక్రాంతి సంబరాలు

జామి: మండలంలోని భీమసింగిలో ఎస్ గ్రూప్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. యువతకు రన్నింగ్, క్రికెట్, క్విజ్, తదితర పోటీలు మూడు రోజులు పాటు నిర్వహిస్తామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ గ్రూప్ అధ్యక్షుడు విజినిగిరి అప్పలరాజు, కార్యదర్శి రమణమూర్తి, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, గ్రామ పెద్దలు జొన్నాడ సత్యం నాయుడు, ధనియాల పైడిరాజు, సభ్యులు జె.ప్రసాద్, ఎస్.సత్యం పాల్గొన్నారు.

శ్రీరాముడు అందరివాడు

గంట్యాడ: శ్రీరామచంద్రుడు అందరివాడని హిందూ ధర్మ రక్షా సమితి ప్రతినిధి పిళ్లా వినోద్ అన్నారు. అయోధ్యలోని రామజన్మభూమిలో ఈనెల 22న రామమందిరం ప్రారంభించనున్న నేపథ్యంలో హిందూ ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో నరవ గ్రామంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు.

విశాఖ ఎంపీగా ఝాన్సీలక్ష్మిని గెలిపించుకుందాం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున విశాఖపట్నం ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీలక్ష్మిని పార్టీ అధిష్టానం ప్రకటించిందని, ఆమెను అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలోని అర్ధన్నపాలెం గ్రామ సమీపంలోని తన క్యాంపు ఆఫీస్ వద్ద మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతితో కలిసి ఆదివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విశాఖ ఎంపీ అభ్యర్థిగా ఝాన్సీలక్ష్మిని ప్రకటించడంపై ఎస్.కోట నియోజకవర్గ ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. దశాబ్దాల కాలంగా ఈ ప్రాంత వ్యక్తులకు ఎంపీగా పోటీ చేసే అవకాశం లభించలేదని, సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాంత వ్యక్తులను గుర్తించి ఝాన్సీలక్ష్మిని అభ్యర్థిగా ఖరారు చేయడం గొప్పవిషయమన్నారు. ఆమెకు గతంలో బొబ్బిలి,విజయనగరం ఎంపీగా పనిచేసిన అనుభవం ఉందని, గొప్ప విద్యావేత్తని చెప్పారు. డీసీసీబీ చైర్మన్ వేచలపు చిన్నరామునాయుడు, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, పీఏసీఎస్‌ల అధ్యక్షులు గొరపల్లి శివ, కొత్తవలస, జామి మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, గొర్లె రవికుమార్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, జామి వైస్ ఎంపీపీ వెంకటరావు, పార్టీ నాయకులు పల్లా భీష్మ, వెంకన్నపాత్రుడు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి కల్యాణం

లక్కవరపుకోట: ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని రెల్లిగౌరమ్మపేట రామాలయంలో పినిశెట్టి కిష్టప్పదొర ఆధ్వర్యంలో గో దాదేవి కల్యాణాన్ని పురోహితులు ఆదివారం వైభవంగా నిర్వహించా రు.అనంతరం అన్నసమారాధన చేశారు.అలాగే శ్రీరాంపురం, లక్కవరపుకోట రామాలయాల్లో గోదాదేవి కల్యాణం జరిపారు.

గజపతినగరంలో..

గజపతినగరం: స్థానిక రామాలయంలో గోదాదేవి, రంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని 30మంది దంపతులతో అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆదివారం ఘనం గా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు.

దత్తి వేంకటేశ్వరస్వామి ఆలయంలో

దత్తిరాజేరు: దత్తి గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో రంగనాథస్వామి కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణమాచార్యుల ఆధ్వరంలో ఆదివారం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పెంకి తిరుపతినాయుడు,లక్ష్మీ దంపతులతో ప్రత్యేక పూజలు చేయించారు.


ఎల్.కోట: ఆర్.జి.పేట రామాలయంలో గోదాదేవి కల్యాణం

స్వామి వారి కల్యాణాన్ని వీక్షించేందుకు చుట్టు పక్క గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు


విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు దంపతులు

వేపాడ: మండలంలో కుమ్మపల్లిలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు కుటుంబం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఎంపీపీ సత్యవంతుడు మాట్లాడుతూ తన తాత డెక్క బొమ్మి నాయుడు జ్ఞాపకార్థం ఏటా ముగ్గుల పోటీల నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యకు బాలబడి దోహదం

చీపురుపల్లి: పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం బాలబడులు ఎంతగానో దోహదపడతాయని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తనయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ అన్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి మెట్టకాలనీలో శోధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలబడిని శోధన వ్యవస్థాపకులు డాక్టర్ పి.డి.కామేశ్వరరావుతో కలిపి ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ శోధన ఆధ్వర్యంలో ఎన్నో బాలబడులు ఏర్పాటు చేశారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు మూడేళ్ల నుంచే ఆట, పాటలతో కూడిన విద్యను బాలబడుల ద్వారా అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. చీపురుపల్లి ప్రాంతంలో ఏర్పాటైన బాలబడులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద పిల్లల కోసం ఇలాంటి బాలబడులు మరిన్ని ఏర్పాటు చేయాలని తమ నుంచి పూర్తి సహకారం ఉంటుందని సూచించారు. జిల్లా టెలికాం బోర్డు మెంబర్ ఇప్పిలి తిరుమల, వైఎస్సార్‌సీపీ నాయకులు కొసిరెడ్డి రమణ, ముల్లు పైడిరాజు, కరణపు ఆది, మజ్జి శంకర్, బూరాడ మహేష్, శోధన సంస్థ వలంటీర్లు పాల్గొన్నారు.


బాలబడి ప్రారంభోత్సవంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ

దుస్తుల పంపిణీ

దత్తిరాజేరు: సంక్రాంతి సందర్భంగా మండలంలోని ఇంగిలాపల్లిలో సర్పంచ్ గర్భాపు విజయలక్ష్మి ఆదివారం సుమారు 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గర్భాపు శ్రీనివాసరావు, కొల్లి తిరుపతి, తాడ్డి సంతోష్ పాల్గొన్నారు.

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

షికారుగంజి గ్రామంలో అమ్మ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు దేవారపు సురేష్ ఆధ్వర్యంలో 30 మంది వృద్ధులకు చీరలు,పంచెలు, 22 మంది పిల్లలకు ప్యాంట్‌లు, షర్ట్‌లు అందజేశారు. గ్రామపెద్ద తిరుతిరావు, ఆ ఫౌండేషన్ సభ్యులు ఈశ్వరరావు,సాయి,సురేష్ పాల్గొన్నారు.

విజయరాంపురంలో..

విజయరాంపురంలో ఆ గ్రామానికి చెందిన వాడపల్లి నూకశెట్టి, గోర్జి నారాయణరావు, మరడ కామేష్ తమ నిధులతో 90 మంది వృద్ధులకు దుప్పట్లు, చీరలు, పంపిణీ చేశారు.

భీమసింగిలో..

జామి: మండలంలోని భీమసింగి గ్రామంలో ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం అన్నదానం నిర్వహించారు. గ్రామపెద్దలు చందక అరసవల్లి, రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ అప్పలరాజు, గేదెల రమణబాబు, పతివాడ బలరాం,నాని తదితరులు పాల్గొన్నారు.


దత్తిరాజేరు: విజయరాంపురంలో వృద్ధులకు పంచెలు, దుప్పట్లు అందజేస్తున్న దాతలు


దత్తిరాజేరు: ఇంగిలాపల్లిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి, తదితరులు


జామి: భీమసింగిలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ సంజీవి, తదితరులు


దత్తిరాజేరు: షికారుగంజిలో వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న అమ్మసేవా ఫౌండేషన్ సభ్యులు

నిత్యావసర సరుకుల పంపిణీ


పేదలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న 'మన నేస్తం' సంస్థ సభ్యులు

వేపాడ: సంక్రాంతి పండగ నేపథ్యంలో మండల కేంద్రంలో 21 పేద కుటుంబాలకు 'మన నేస్తం' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం 18 రకాల నిత్యావసర సరుకులు, టవల్‌లు పంపిణీ చేశారు. ఆ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు


ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

గుర్ల: సంక్రాంతి నేపథ్యంలో స్థానిక రామాలయం వద్ద గుర్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో 100 మంది మహిళలు పాల్గొన్నారని ఉపాధ్యాయుడు రాలి శ్రీనివాసరావు తెలిపారు. అలాగే చిన్నారులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.